క్లుప్తంగా

ర్యాగింగ్‌కు పాల్పడితే కఠినచర్యలు

పెనుగొండ: కళాశాల విద్యార్థులు ర్యాగింగ్, క్రమశిక్షణరాహిత్య చేష్టలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని పెనుగొండలోని ఎస్వీకేపీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వైవీవీ అప్పారావు హెచ్చరించారు. ఎస్వీకేపీ కళాశాలలో మంగళవారం డిసిప్లిన్ అండ్ యాంటీ ర్యాగింగ్ కమిటీ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. సదస్సులో ప్రిన్సిపాల్ అప్పారావు మాట్లాడుతూ విద్యార్థులు ర్యాగింగ్, అల్లరి కార్యకలాపాలకు పాల్పడకుండా కళాశాలలో ఉన్న సదుపాయాలను సద్వినియోగం చేసుకుని బాగా చదవాలని పిలుపునిచ్చారు. స్థానిక సీఐ జీఎన్వీ.నాగేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థులు దురలవాట్లు, అసభ్య చేష్టలకు దూరంగా ఉండాలన్నారు. దురలవాట్లతో విద్యార్థులు భవిష్యత్‌కోల్పోతారన్నారు. కార్యక్రమంలో స్థానిక ఎస్సై ఎస్ఎన్వీ రమేష్, ఆఫీస్ సూపరింటెండెంట్ సంకురాత్రి సూర్యనారాయణ, యాంటీ ర్యాగింగ్ కమిటీ మెంబర్స్ తాడి రమేష్, ఎం.మురళీకృష్ణ, కె.సతీష్, బి.బాపిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఏఎస్ఎన్ఎం కళాశాలలో మత్స్యకార దినోత్సవం



మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ రాజరాజేశ్వరి

పాలకొల్లు సెంట్రల్: దేశంలోనే పశ్చిమగోదావరి జిల్లా ఆక్వా రంగంలో అగ్రగామిగా ఉందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి రాజరాజేశ్వరి అన్నారు. మంగళవారం స్థానిక అద్దేపల్లి సత్యనారాయణ మూర్తి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జువాలజీ, ఆక్వా కల్చర్ డిపార్ట్‌మెంట్ వరల్డ్ ఫిషరీస్ డే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రాజరాజేశ్వరి మాట్లాడుతూ ఆక్వా రంగంపై అభివృద్ధిపై 1997లో మొట్టమొదట చర్చ జరిగిందన్నారు. అనంతరం 2015 నవంబర్ 21 నుంచి ప్రతీ సంవత్సరం వరల్డ్ ఫిషరీస్ డే సెలబ్రేషన్స్ జరుపుకుంటున్నామని తెలిపారు. కళాశాలలో ఎంఎస్సీ ఆక్వా కల్చర్, బీఎస్సీ ఆక్వా కల్చర్ రెండు ప్రవేశపెట్టి విద్యార్థులకు చక్కటి పరిశోధనాత్మకమైన బోధనలు అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు పి.శ్రీనివాసరావు, పి.శిరీష, హెప్సీ రాణి పాల్గొన్నారు.

ఫిష్ ఆంధ్ర రిటైల్ షాపు ప్రారంభం


ఫిష్ ఆంధ్ర రిటైల్‌షాపును ప్రారంభిస్తున్న ఎంపీపీ

పెనుమంట్ర: చిరు వ్యాపారులకు జగనన్న ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగానే ఉంటుందని వారి కుటుంబాల సంక్షేమం కోసం వైఎస్సార్ సీపీ ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందని ఎంపీపీ కర్రి వెంకట నారాయణరెడ్డి అన్నారు. మంగళవారం మత్స్యకార దినోత్సవం సందర్భంగా పెనుమంట్ర మార్కెట్‌లో రూ. 10 లక్షలతో లంకె వెంకటలక్ష్మి అనే మహిళకు కేటాయించిన జగనన్న ఫిష్ ఆంధ్ర రిటైల్ షాపును ఆయన ప్రారంభించారు. ఈ పథకం ద్వారా లబ్ధిదారులకు సబ్సిడీతో కూడిన రుణాలను అందజేస్తుందని, వినియోగదారులకు సరసమైన ధరలకు చేపల విక్రయిస్తారని అన్నారు. తొలి అమ్మకాలను ఏఎంసీ చైర్‌పర్సన్ వెలగల వెంకటరమణ ప్రారంభించారు. పెనుమంట్ర, గరువు, జుత్తిగ గ్రామాల సర్పంచ్‌లు తాడిపర్తి ప్రియాంక, ముదునూరి నాగరాజు, తమనంపూడి వీర్రెడ్డి, ఉపసర్పంచ్ భూపతిరాజు శ్రీనివాసరాజు, ఎంపీటీసీ సభ్యురాలు చింతపల్లి మంగాదేవి పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమం జగన్‌తోనే సాధ్యం

చీఫ్ విప్ ప్రసాదరాజు

నరసాపురం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మన భవిష్యత్ అని రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మళ్లీ వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా మనకు కావాలని ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు. మంగళవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని పట్టణంలోని 28,29 వార్డులకు సంబంధించి 14వ వార్డు సచివాలయం వద్ద నిర్వహించారు. ఈ సందర్భంగా ముదునూరి మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలు పూర్తిగా అమలు చేసిన చరిత్రలో గతంలో ఏ నాయకుడికి లేదన్నారు. 28,29 వార్డుల్లోనే అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు రూ.28 కోట్లు ఖర్చు చేశామని వివరించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కె.వెంకటేశ్వరరావు, కౌన్సిలర్లు వైకేఎస్, సిర్రా కాంతమ్మ, షేక్ బులిమస్తాన్, వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు బూసరపు జయ, నాయకులు కోటిపల్లి దొరయ్య, పతివాడ మార్కెండేయులు, గోరు సత్తిబాబు పాల్గొన్నారు.



నరసాపురం: పట్టణంలోని రైల్వేస్టేషన్ రోడ్డులో 14వ వార్డు సచివాలయం వద్ద మాట్లాడుతున్న ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు


నరసాపురం రూరల్: కె.బేతపూడి వైఎస్సార్ సీపీ జెండాను ఆవిష్కరిస్తున్న నాయకులు

నరసాపురం మండలంలో..

నరసాపురం రూరల్: పేద, మధ్య తరగతి వర్గాల ప్రజలు ఆర్థికంగా ఎదగాలంటే సీఎం జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ సీఎంగా కొనసాగాల్సిన అవసరం ఉందని కె.బేతపూడి సర్పంచ్ బెల్లపు శ్రీరోజారాణి అన్నారు. మంగళవారం కె.బేతపూడి గ్రామంలో జరిగిన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత గ్రామ అభివృద్ధి, సంక్షేమ బోర్డును ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ గుబ్బల రాధాకృష్ణ, దొంగ మురళీకృష్ణ, కాకిలేటి ఆనంద్, రావి బ్రహ్మాజీ, మైలాబత్తుల శ్రీను, జవ్వాది హనుమంతు, కొత్తపల్లి కాశీవిశ్వనాథం తదితరులు పాల్గొన్నారు.

మొగల్తూరులో

సీఎం జగన్ పాలనలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకువచ్చి సంక్షేమ అభివృద్ధిని ప్రజల ముంగిటకు తీసుకు వచ్చారని సర్పంచ్ పడవల మేరీ పేర్కొన్నారు. మొగల్తూరులోని 4వ సచివాలయం పరిధిలో మంగళవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు మోటుపలి రామభాస్కరావు, వైస్ ఎంపీపీ కైల సుబ్బారావు, కుక్కల కృష్ణమోహన్, పడవల సత్యనారాయణ, గుబ్బల నారాయణమూర్తి, తన్నీడి గిరి పాల్గొన్నారు.

పోడూరులో..

పోడూరు: సీఎం జగనన్న పాలనలో ఇంటింటికీ వెల్లువలా నవరత్నాల సంక్షేమ పథకాలు అందుతున్నాయని ఎంపీపీ సబ్బితి సుమంగళి సాగర్ అన్నారు. గుమ్మలూరు శివారు పైడావ సచివాలయం–2 పరిధిలో మంగళవారం గ్రామ సర్పంచ్ గొట్టుముక్కల సోనియారమేష్ అధ్యక్షతన 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా సచివాలయం వద్ద వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాల వివరాలతో డిస్‌ప్లే ఏర్పాటు చేశారు. వైఎస్సార్‌సీపీ జెండాను ఎగురవేశారు. అనంతరం ఇంటింటికీ పర్యటించి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో జేసీఎస్ కన్వీనర్ పైడి ఏసుబాబు, ఈఓపీఆర్‌డీ ఎం.బలరామరాజు, ఎంపీటీసీ సభ్యుడు అంబటి సుధాకర్, సచివాలయ కన్వీనర్ నేలపూడి సురేష్, విప్పర్తి విజయచంద్ర, బొక్కా చిట్టిబాబు, పాలమూరి భూషణ్, కో ఆప్షన్ మెంబర్ షేక్ మీరా అక్తర్ సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

పెనుమంట్రలో..

పెనుమంట్ర: దేశంలో ఎక్కడాలేని విధంగా సంక్షేమ పథకాలు అమలు జరిపి, పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన ప్రభుత్వం జగనన్నదే అని ఎంపీపీ కర్రి వెంకటనారాయణరెడ్డి అన్నారు. మంగళవారం జుత్తిగ గ్రామంలో సర్పంచ్ తమనంపూడి వీర్రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన సంక్షేమ పథకాల డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరించారు. కార్యక్రమంలో పెనుగొండ ఏఎంసీ చైర్‌పర్సన్ వెలగల వెంకటరమణ, ఎంపీటీసీ సభ్యురాలు మాంద్రు శాంతకుమారి వెంకటేష్, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు గూడూరి దేవేంద్రుడు, సచివాలయ కన్వీనర్ కొవ్వూరి చిన్నారెడ్డి, డాక్టర్ గోపాలకృష్ణంరాజు, గుడిమెట్ల సాయిమురళీరెడ్డి, నల్లమిల్లి విజయకుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు

పెనుగొండలో..

పెనుగొండ: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంతోనే రాష్ట్రంలో అన్నివర్గాల సంక్షేమం సాధ్యమని దేవ సర్పంచ్ నల్లూరి సత్యనారాయణ అన్నారు. పెనుగొండ మండలం దే వగ్రామంలో మంగళవారం ఆయన అధ్యక్షతన 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా సర్పంచ్ సత్యనారాయణ, వైస్‌ఎంపీపీ పాలపర్తి సుబ్రహ్మణ్యం, మండల కన్వీనర్ నల్లమిల్లి బాబిరెడ్డి చేతులమీదుగా సచివాలయం వద్ద వైఎస్సార్ సీపీ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో జేసీఎస్ కన్వీనర్ సాకా సుబ్రహ్మణ్యం, సొసైటీ ఛైర్మన్ గుడాల చిన రామకృష్ణ, పులిదిండి వెంకటేశ్వరరావు, ఈతకోట సూర్యారావు, వలంటీర్లు, సచివాలయ సిబ్బంది, గృహసారథులు పాల్గొన్నారు.

ఆచంట వేమవరంలో..

అవినీతి లంచగొండితనానికి తావులేకుండా అక్కచెల్లెమ్మల బ్యాంకుఖాతాల్లోనే నేరుగా సంక్షేమ పథకాల సొమ్ము జమచేస్తున్న ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిదేనని ఆచంట వేమవరం సర్పంచ్ జక్కంశెట్టి చంటి అన్నారు. ఆచంట వేమవరం గ్రామంలో మంగళవారం ఆయన అధ్యక్షతన 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా సర్పంచ్ చంటి చేతులమీదుగా సచివాలయం వద్ద వైఎస్సార్‌సీపీ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ కొండేటి సురేష్, కార్పొరేషన్ డైరెక్టర్ అందే నాగబసవన్న, ఏఎంసీ డైరెక్టర్ గెద్దాడ వరలక్ష్మి, సొసైటీ చైర్మన్ వీరా వీరభద్రం, నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు కొడమంచిలి రాజు పాల్గొన్నారు.

యలమంచిలిలో..

యలమంచిలి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాలుగున్నరేళ్ల పాలనలో మీకు లేదా మీ కుటుంబానికి న్యాయం జరిగిందని భావిస్తేనే వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్ సీపీకి ఓటెయ్యమని వైఎస్సార్ సీపీ పాలకొల్లు నియోజకవర్గ ఇన్‌చార్జి గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) కోరారు. కాజ పడమర గ్రామంలోని సచివాలయం వద్ద మంగళవారం జరిగిన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో ఉన్న ప్రతి కుటుంబానికి జగనన్న పాలనలో న్యాయం జరిగిందన్నారు. కాజ పడమర గ్రామంలో ఈ నాలుగున్నరేళ్లలో ప్రత్యక్ష నగదు బదలీలో 25 పథకాల ద్వారా రూ.8.79 కోట్లు, పరోక్ష నగదు బదలీలో మరొక 8 పథకాల ద్వారా రూ.4.28 కోట్లు, గ్రామాభివృద్ధికి రూ.3.57 కోట్లు వెరసి మొత్తం రూ16.64 కోట్లు ఖర్చు చేసినట్లు వివరిస్తూ సచివాలయం వద్ద ఏర్పాటు చేసిన బోర్డులను నాయకులు ప్రారంభించారు. అనంతరం సచివాలయం వద్ద పార్టీ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో సర్పంచ్ గుబ్బల వేణుగోపాలస్వామి, పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు వరసాల చిట్టిబాబు నాయకులు బండి ఏసుబాబు మామిడిశెట్టి సత్యనారాయణ, కడలి రాంపండు, గుబ్బల రామకృష్ణ, డేగల సూర్యప్రభ వెంకటేశ్వరరావు, కొండేటి రవి, ఈఓపీఆర్డీ అమీర్ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధికి అడ్డంకిగా టీడీపీ ఎమ్మెల్యే నిమ్మల

పాలకొల్లు అర్బన్: నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే నిమ్మల అడ్డంకిగా మారారని వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) ఆగ్రహం వ్యక్తం చేశారు. పాలకొల్లు మండలం దిగమర్రు సచివాలయ ఆవరణలో మంగళవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో గుడాల గోపి పాల్గొని మాట్లాడారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతుంటే పాలకొల్లు ఎమ్మెల్యే నిమ్మల వాటిని అడ్డుకుంటూ చెడు ప్రచారం చేస్తున్నారని, అటువంటి వ్యక్తికి రానున్న ఎన్నికల్లో మహిళలు బుద్ధిచెప్పాలని కోరారు. ఈ నెల 8న బస్సు యాత్ర విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గ్రామంలో 4413 మంది లబ్ధిదారులకు ప్రత్యక్ష, పరోక్ష, అభివృద్ధి పనుల ద్వారా రూ.12, 54,16,590 లబ్ధి చేకూర్చారని వివరించారు. సర్పంచ్ రాపాక నగేష్ కరుణాకర్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో నోడల్ అధికారి కేఎం వైభావతి, పంచాయతీ కార్యదర్శి ఓదూరి సూర్యప్రకాశరావు (రాజా), వీఆర్వో బళ్ల రాజా, పార్టీ మండల కన్వీనర్ విప్పర్తి ప్రభాకరరావు, మండల సచివాలయ కన్వీనర్ పార్శి వెంకటరత్నం, గ్రామ ఉపసర్పంచ్, వైసీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు కొండేటి మల్లికార్జునరావు, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఏనుగుపల్లి చంద్రశేఖర్, సర్పంచ్‌ల ఛాంబర్ అధ్యక్షుడు గుమ్మాపు పెద్దిరాజు పాల్గొన్నారు.


పాలకొల్లు అర్బన్: దిగమర్రు సచివాలయ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి)


పోడూరు: పైడావలో ఇంటింటికీ సంక్షేమ పథకాలను వివరిస్తున్న నాయకులు


పెనుమంట్ర: జుత్తిగలో వై ఏపీనీడ్స్ జగన్ బ్రోచర్‌లు అందజేస్తున్న నాయకులు


పెనుగొండ: దేవ గ్రామంలో సంక్షేమ పథకాల డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరిస్తున్న నాయకులు


యలమంచిలి: కాజ పడమరలో పథకాల వివరాల బోర్డును ఆవిష్కరిస్తున్న గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి)

పిల్లలకు పుస్తక పఠనం అలవాటు చేయాలి

నరసాపురం: పిల్లలకు పుస్తక పఠనం అలవాటు చేయాల్సిన బాధ్యత తల్లితండ్రులపై ఉందని నరసాపురం మున్సిపల్ కమిషనర్ కె.వెంకటేశ్వరరావు అన్నారు. గ్రంథాలయాల వారోత్సవాల ముగింపు కార్యక్రమాన్ని స్థానిక గ్రంథాలయ భవనం వద్ద గ్రేడ్–1 లైబ్రేరియన్ కేజేఎస్ఎల్ కుమారి అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న కమిషనర్ మాట్లాడుతూ ప్రస్తుత టీవీ, సెల్‌ఫోన్, ఇంటర్నెట్ యుగంలో పుస్తక పఠనం పూర్తిగా తగ్గిపోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. పుస్తక పఠనమే విజయ మార్గమని గొప్పగొప్ప వ్యక్తుల జీవిత చరిత్రలు చదివితే అర్థమవుతుందని చెప్పారు. లైబ్రేరియన్ కుమారి మాట్లాడుతూ పిల్లలకు చిన్న, చిన్న కథల పుస్తకాలు చదవడం దగ్గర నుంచి అలవాటు చేయాలన్నారు. అనంతరం వివిధ ఆటల పోటీల్లో విజేతలకు అతిథుల చేతుల మీదుగా బహుమతులు అందించారు. కార్యక్రమంలో రెడ్డప్ప దవే జీ, గ్రంథాలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ పండా నాగేంద్ర త్రినాథ్ తదితరులు పాల్గొన్నారు.


చెస్ పోటీల్లో విజేతలకు బహుమతులు అందిస్తున్న దృశ్యం

కులగణనతో సామాజిక ప్రయోజనాలు

పోడూరు: కులగణనతో సామాజికంగా అనేక ప్రయోజనాలు ఉంటాయని జెడ్పీటీసీ సభ్యుడు గుంటూరి పెద్దిరాజు అన్నారు. కులగణనపై మంగళవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో వలంటీర్లు, సచివాలయ సిబ్బందికి శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు పెద్దిరాజు మాట్లాడుతూ ప్రభుత్వ పథకాల అమలులో పారదర్శకత, జనాభావారీగా సామాజికంగా అన్నివర్గాలకు న్యాయం చేసేందుకే ప్రభుత్వం కులగణన చేపట్టిందన్నారు. డీపీఓ ఎస్వీఎస్ ప్రసాద్‌యాదవ్ మాట్లాడుతూ ఈ నెల 27 నుంచి గ్రామాల్లో కులగణన సర్వే చేస్తారన్నారు. వలంటీర్లు సమగ్రంగా సర్వే నిర్వహించేలా, సర్వే పారదర్శకంగా జరిగేలా సచివాలయ సిబ్బంది కృషి చేయాలనీ, స్థానిక ప్రజాప్రతినిధులు సర్వేకు సహకరించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎంపీపీ సబ్బితి సుమంగళి సాగర్, పోడూరు సర్పంచ్ శెట్టిబత్తుల సువర్ణరాజు, తహశీల్దార్ ఆర్‌వీ కృష్ణారావు, ఇన్‌చార్జి డీఎల్‌పీఓ ఎం.బలరామరాజు, ఎంపీడీఓ డి.సుహాసిని తదితరులు పాల్గొన్నారు.



పోడూరులో మాట్లాడుతున్న జెడ్పీటీసీ సభ్యుడు గుంటూరి పెద్దిరాజు

ఆడపిల్ల చదువుతోనే సమాజాభివృద్ధి

యలమంచిలి: ఆడపిల్ల చదువుకుంటే ఆ కుటుంబంతోపాటు సమాజమంతా అభివృద్ధి చెందుతుందని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ షేక్ హసీనా అన్నారు. బేటి బచావో, బేటి పడావో కార్యక్రమంలో భాగంగా మంగళవారం పెనుమర్రు మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల, కొంతేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో సమావేశాలు నిర్వహించి అమ్మాయిల చదువు ప్రాధాన్యతను వివరించారు. అనంతరం చెడు స్నేహాల వల్ల ఇబ్బందులు, గుడ్ టచ్, బ్యాడ్ టచ్ గురించి వివరించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు కవురు గోపి, పాలంకి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.


యలమంచిలి: పెనుమర్రులో మాట్లాడుతున్న ఐసీడీఎస్ సూపర్‌వైజర్ షేక్ హసీనా

పూలపల్లిలో..

పాలకొల్లు అర్బన్: ఆడపిల్లలను చదివిస్తే కుటుంబంతో పాటు సమాజం అభివృద్ధి చెందుతుందని ఐసీడీఎస్ పాలకొల్లు ప్రాజెక్టు సీడీపీఓ సీహెచ్ ఇందిర అన్నారు. బేటీ బచావో–బేటీ పడావో కార్యక్రమంలో భాగంగా మంగళవారం పూలపల్లి జెడ్పీ హైస్కూల్ ఆవరణలో బాలికల అవగాహన సదస్సు నిర్వహించారు. బాలికలతో ప్రతిజ్ఞ చేయించారు. పాఠశాల హెచ్‌ఎం జీటీవీ కుమార్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పులఖండం సత్యవేణి, ఎంఎస్‌కే అధ్యక్షురాలు వరలక్ష్మి, అంగన్‌వాడీ టీచర్లు దుర్గ, గొల్ల రజని, సుబ్బలక్ష్మి, హేమలత, సతార్ బీబీ పాల్గొన్నారు.

హెల్త్ ఇన్సూరెన్స్ కల్పించాలి

పాలకొల్లు అర్బన్: పీహెచ్‌సీ పరిధిలోని హెల్త్ అండ్ వెల్‌నెస్ సెంటర్లలో పనిచేస్తున్న ఎంఎల్‌హెచ్‌పీలుగా పని చేస్తున్న జీతాలతో పాటు ఇన్‌సెంటివ్ ఇవ్వాలని కోరుతూ మంగళవారం మెడికల్ ఆఫీసర్ డా. అద్దాల ప్రతాప్‌కుమార్‌కి వినతిపత్రం అందజేశారు. హెల్త్ ఇన్సూరెన్స్ పాలసీ కల్పించడంతో పాటు ఏడాదికి 15 రోజుల సెలవులతో పాటు ప్రభుత్వ సెలవులు కూడా తమకు ఇవ్వాలని కోరారు.

టీడీపీ, జనసేన నాయకుల నిలదీత

నరసాపురం: స్థానిక అంబేడ్కర్ సెంటర్‌లో ముందుస్తు అనుమతి లేకుండా, సమాచారం లేకుండా ధర్నా చేపట్టిన టీడీపీ, జనసేన నాయకులపై అటుగా వెళుతున్న ఓ మహిళ ఆగ్రహం వ్యక్తం చేసింది. మీ ఇష్టానికి రోడ్డు అడ్డగించి వెళ్లనీయకపోతే ఎలాగని మండిపడింది. ఈ ఘటనతో కంగుతున్న టీడీపీ, జనసేన నాయకులు కొద్దిసేపు ఆమెతో వాదించి చివరకు చేసేదేమీలేక ఆమెకు దారిచ్చి పంపించారు. మంగళవారం సాయంత్రం ఐదు గంటల సమయంలో జరిగిన ఈ ఘటన పట్టణంలో చర్చనీయాంశమైంది. వివరాల్లోకి వెళ్తే మంగళవారం ఉదయం మున్సిపల్ సిబ్బంది పట్టణంలోని పలు కూడళ్లలో అనుమతి లేకుండా పెట్టిన ఫ్లెక్సీలను తొలగించారు. సాయంత్రం టీడీపీ, జనసేన నాయకులు అధికార వైఎస్సార్ సీపీ ఫ్లెక్సీలు తీయకుండా తమవి మాత్రమే తొలగిస్తున్నారని ఆరోపిస్తూ అంబేడ్కర్ సెంటర్‌లో అప్పటికప్పుడు రోడ్డును దిగ్బంధించారు. అదే సమయంలో బంధువు బైక్‌పై అటుగా వచ్చిన మహిళను కూడా ఈ సందర్భంగా అడ్డగించారు. దీంతో ఆమె వారితో వాదనకు దిగారు. అనుమతి లేకుండా ప్రయాణికులను ఎందుకు ఆపుతారని ప్రశ్నించారు. మీకు ఏదైనా ఇబ్బంది ఉంటే జనాన్ని ఇబ్బందిపెట్టకుండా శాంతియుతంగా ఆందోళన చేసుకోవచ్చు కదా? అని ప్రశ్నించారు. మహిళ నుంచి ఇలా ఊహించని రీతిలో నిలదీత ఎదురవ్వడంతో టీడీపీ, జనసేన నాయకులు అయోమయంలో పడ్డారు.


టీడీపీ, జనసేన నాయకులతో వాదనకు దిగుతున్న మహిళ

పాడిపరిశ్రమ అభివృద్ధికి ప్రభుత్వం కృషి

పోడూరు: రాష్ట్రంలో పాడిపరిశ్రమ అభివృద్ధికి ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తుందని పశుసంవర్ధకశాఖ తాడేపల్లిగూడెం ఉప సంచాలకులు డాక్టర్ ఎల్‌కే సుధాకర్ అన్నారు. కవిటం గ్రామంలో మంగళవారం పశుసంవర్థక శాఖ, పశుగణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో దూడల ప్రదర్శన, అందాలపోటీలు నిర్వహించారు. దాదాపు 32 లేగదూడలు ప్రదర్శనలో పాల్గొన్నాయి. అనంతరం ప్రదర్శనలో పాల్గొన్న లేగదూడలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు, కన్సోలేషన్ బహుమతులు, మెడికల్ కిట్‌లు అందజేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు గుంటూరి పెద్దిరాజు, ఎంపీపీ సబ్బితి సుమంగళి సాగర్, పోడూరు సహాయ సంచాలకులు డాక్టర్ పి.జయకర్ జాన్సన్ పాల్గొన్నారు.